క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక

భువనగిరి : మండలంలోని జమ్మాపూర్, మన్నెవారిపంపు గ్రామాల్లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. జమ్మాపురం గ్రామ అధ్యక్షుడిగా సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా చిన్నబత్తిని ప్రసాద్, మన్నెవారుపంపు గ్రామ అధ్యక్షుడిగా జి.రాజశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొయిని మల్లేశం ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కోర్ కమిటీ సభ్యుడు నక్కల ఆదినారాయణ, ఎలిమినేటి కృష్ణారెడ్డి, చిక్కుల వెంకటేశం, పిన్నం రాజు, జంగయ్య, శివానంద్, వెంకటేశ్ పాల్గొన్నారు.

బీజేపీ బూత్ కమిటీ..

ఆలేరురూరల్ : మండలంలోని మంతపురి, గొలనుకొండ గ్రామాల్లో ఆదివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్యామ్ సుందర్‌రావు సమక్షంలో బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ నందకుమార్, అసెంబ్లీ ఇన్‌చార్జ్ చిరిగె శ్రీనివాస్, మండల అధ్యక్షుడు రాఘవేంద్ర, బూత్ అధ్యక్షుడు శేఖర్, అనిల్, సత్తయ్య ప్రశాంత్ భాస్కర్ పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా నల్ల నాగేశ్వర్



భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నల్ల నాగేశ్వర్, ఉపాధ్యక్షుడిగా పెద్దల సుధాకర్, మూటపురం రవి, ప్రధానకార్యదర్శిగా కుక్క బాలనర్సింహ, క్రీడల కార్యదర్శులుగా కుక్క శివ, వినోద్, కోశాధికారిగా పోతగల్ల నరహరి, సాంస్కృతిక కార్యదర్శులుగా పెద్దల నవీన్, నల్ల మహేందర్, సహాయ కార్యదర్శులుగా శ్రీకాంత్, విక్రమ్, పృథ్వి, నల్ల శివ, కార్యవర్గ సభ్యులుగా అరుణ్, సోను, వంశీ, సాయి, ప్రశాంత్, శివ, సంజయ్ ఎన్నికయ్యారు.

వడ్డెర యువజన సంఘం మండల అధ్యక్షుడిగా రాజు

గుండాల : తెలంగాణ వడ్డెర యువజన సంఘం చారిట్రబుల్ ట్రస్టు సేవా సంఘం మండల అధ్యక్షుడిగా మాసాన్‌పల్లి గ్రామానికి చెందిన ఆలకుంట్ల రాజును నియమిస్తూ ఆదివారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అవి లు మల్లు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ వడ్డెర కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

పసునూరి శ్రీధర్‌బాబుకు డాక్టరేట్



మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన పసునూరి శ్రీరాములు కుమారుడు శ్రీధర్‌బాబు ఆదివారం తెలంగాణ యూనివర్సిటీ (నిజామాబాద్) నుంచి డాక్టరేట్ పొందారు. రోల్ ఆఫ్ టెలివిజన్ న్యూస్ ఇన్ తెలంగాణ మూమెంట్ అనే అంశంపై శ్రీధర్‌బాబు చేసిన పరిశోధనకు గాను పీహెచ్‌డీ ప్రధానం చేసినట్లు తెలిపారు. తెలంగాణ యూనివర్సిటీ మాస్ కమ్యూనికేషన్ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ గంటా చంద్రశేఖర్ పర్యవేక్షణలో తన పరిశోధన, గ్రంధ రచనను సమర్పించినట్లు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలివేత

భువనగిరిటౌన్ : పట్టణంలోని సమ్మద్‌చౌరస్తా పరిసర ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమ్మద్‌చౌరస్తా వద్ద ఉన్న పాత విద్యుత్ పోల్స్‌ను తొలగించి కొత్త విద్యుత్ పోల్స్‌ను ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ప్రజలందరూ సహకరించాలని కోరారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

మోత్కూరు : గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మోత్కూరు ఎస్‌ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని దాచారం గ్రామంలో నేరాల నియంత్రణపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎస్‌ఐ శ్రీకాంత్ రెడ్డికి సన్మానం

మోత్కూరు : మోత్కూరు ఎస్‌ఐగా బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్‌రెడ్డిని ఆదివారం బీజేపీ, టైలర్స్ యూనియన్ నాయకులు వేర్వేరుగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు గౌరు శ్రీనివాస్ గుప్తా, ధీటి సందీప్, మరాటి అంజయ్య, బయ్యని రాజు, సజ్జనం మనోహర్, టైలర్స్ యూనియన్ సభ్యులు జిల్లా రవి, దండ సత్యం, ఎడ్ల చంద్రయ్య పాల్గొన్నారు.

పెంచిన ధరలు ఉపసంహరించుకోవాలి

మోత్కూరు : పెంచిన ఔషధాలు, టోల్‌గేట్ ధరలను ఉపసంహరించుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పేరుతో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి సామాన్య ప్రజలపై భారం మోపుతుందన్నారు. ఈ సమావేశంలో సీపీఎం మండల నాయకులు వెండి యాదగిరి, పిట్టల చంద్రయ్య, చింతకింది సోమరాజ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటారు.. సంరక్షణ మరిచారు

- హరితహారంలో భాగంగా చెరువులు, కుంట కట్టలపై నాటిన ఈత మొక్కలు
- సంరక్షణ లేకపోవడంతో సగానికి పైగా ఎండిపోయిన వైనం



రామయ్య చెరువు కట్టపై ఎండిపోయిన మొక్కలు



మర్యాల ఈదుల చెరువు కట్టపై..

బొమ్మలరామారం : నారు పోసినోడు నీరు పోయక పోతాడా అనేది సామెత.. ఆ సామెతకు పాతర వేశారు ఎక్సైజ్, ఉపాధిహామీ అధికారులు. హరితహారంలో భాగంగా మండలంలోని చెరువులు, కుంట కట్టలు, గీత కార్మిక సంఘం సొసైటీలకు చెందిన భూముల్లో సుమారు 4నుంచి 5వేల మొక్కలు నాటారు. కానీ నాటిన మొక్కలకు నీళ్లు పోయడం మరిచారు. దీంతో మొక్కలన్నీ ఎండిపోయి ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతోంది.

ఇప్పటి వరకు నాటిన ఈత మొక్కలు..

మండలంలోని చీకటిమామిడిలో మొదటి విడతలో 300, చౌదర్‌పల్లిలో 1001, మైలారంలో 180, మల్యాలలో 504, గ్రామానికి చెందిన ఓ రైతు భూమిలో 1001 , మేడిపల్లిలో 501, మర్యాలలో 190 రామలింగంపల్లిలో 500, తిర్మలగిరిలో 502, సోలిపేటలో101 కలసి మొత్తం 4780 ఈత మొక్కలను మొదటి విడుతలో నాటారు. రెండో విడుతలో హాజీపూర్‌లోని చిన్న చెరువు కట్ట వెంట 301, మర్యాల ఊర చెరువు గట్టుపై 801 ,కొత్త చెరువు కట్ట వెంట 390, ఈదుల్లచెరువు గట్టు వెంట 210, పెద్దపర్వతాపూర్ లోతు కుంట చెరువు కట్ట వెంట 300 మొక్కలు నాటారు. మూడో విడతలో మర్యాల గ్రామంలోని ఊర చెరువు కట్ట వెంట 900, తూంకుంట ఊర చెరువు 400, రంగాపూర్ మెరుపు చెరువు 70,తిర్మలగిరి ఊర చెరువు 200, పెద్ద పర్వతాపూర్ వట్టివేలు చెరువు 200, రామలింగంపల్లి అంతం చెరువు కట్ట వెంట 300 మొక్కలను నాటారు. కానీ మొక్కలు సంరక్షణ బాధ్యత తమది కాదంటే తమది కాదడిన ఎక్సైజ్, ఉపాధిహామీ అధికారులు చేతులెత్తేస్తున్నారు. దీంతో నాటిన మొక్కలు మొక్కల్లో సగానికి పైగా ఎండిపోయాయి. లక్షలు ఖర్చు పెట్టి నాటిన మొక్కలను సరంక్షించే బాధ్యతను గాలికి వదిలేశారని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మొక్కలను కాపాడడాలని పలువురు కోరుతున్నారు.

ఈత మొక్కలను సంరక్షించాలి



గీత కార్మికులకు జీవనోపాధి కల్పించేందుకు నాటిన ఈత మొక్కలను సంరక్షించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా తాటి చెట్లు పలు కారణాలతో కనుమరుగవుతున్నాయి. భవిషత్‌లో ఈత చెట్లపైనా ఆధారపడాల్సి వస్తది. ప్రభుత్వం మరింత చొరవ తీసుకుని ఈత మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాం.

–రంగా రామాగౌడ్, చీకటిమామిడి

నియోజకవర్గ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని 12, 13వ వార్డుల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులతో పాటు రూ.20 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణ పనులను ఏ ప్రాంతంలో చేపట్టాలన్న విషయంపై ముందస్తు పరిశీలన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్, చండూర్ మున్సిపాలిటీల పరిధిలో రూ.110 కోట్ల నిధులతో చేపట్టే పనులకు త్వరలోనే రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి కేటీఆర్ శంఖుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో రూ.72కోట్ల నిధులతో చేపట్టిన పనులు 90శాతం పూర్తయ్యాయన్నారు. ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, సింగిల్‌విండో, గ్రంథాలయం చైర్మన్లు వెన్‌రెడ్డి రాజు, చింతల దామోదర్‌రెడ్డి, ఊడుగు మల్లేష్, మున్సిపల్ పబ్లిక్ హెల్త్ డీఈ మనోహర, ఏఈ వెన్నెలకుమార్, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, ఎ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు తాడూరి శిరీషపరమేష్, బొడిగె అరుణబాలకృష్ణ, బండమీది మల్లేష్, కొరగోని లింగస్వామి, నవీన్‌రెడ్డి, కిరణ్, పోలోజు శ్రీనివాస్‌చారి, రమేష్, మల్లేశం పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే

తుర్కపల్లి: తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పెద్దతండా, మోతీరాంతండాకు చెందిన పలువురు నాయకులు ఆదివారం బీజేపీ చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేస్తోందన్నారు. కార్యక్రమంలో రమేశ్‌యాదవ్, రాజుగౌడ్, శ్రీనివాస్, వెంకటేశం, నారాయణ, రామునాయక్, విజయక్ రాజేశ్, సుమన్, రాజు, ఉపేందర్, వెంకటేశ్ పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



చౌటుప్పల్ : గురుకుల పాఠశాలలో హాల్ టికెట్ నంబర్లు వేస్తున్న ఉపాధ్యాయులు

చౌటుప్పల్ : మండలంలో సోమవారం నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశా మని ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మా ట్లాడారు. మండలంలో 1300మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్షా సమయానికి 5నిమిషాల తర్వాత వచ్చే విద్యార్థులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించబోమని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో లైట్లు, ఫ్యాన్లు, మంచినీటి వసతి కల్పించామని తెలిపారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో సోమవారం నుంచి నిర్వహించనున్న పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు చేసినట్లు ఎంఈఓ వి. శ్రీధర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో 214 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో సోమవారం నుంచి జరుగనున్న పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి ఆదివారం తెలిపారు. బాలుర ఉన్నత పాఠశాలలో 200మంది, బాలికల ఉన్నత పాఠశాలలో 150 మంది, ప్ర భుత్వ జూనియర్ కళాశాలలో 200 మంది మొత్తం 550 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి అర గంట ముందే చేరుకోవాలని సూచించారు.

రామన్నపేట : మండలంలో సోమవారం నుంచి జరగనున్న పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మండల విద్యాధికారి శ్రీధర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో 309మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, 126మంది ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణకు 28మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు తెలిపారు.

వలిగొండ : మండలకేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ఉన్నత పాఠశాల, పవిత్రాత్మ పాఠశాల, ఆదర్శ పాఠశాలలో పదో తరగతి పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ శ్రీధర్ ఆదివారం తెలిపారు. మూడు పరీక్ష కేంద్రాల్లో 575 మంది విద్యార్థులు హారుకానున్నారని, ముగ్గురు సూపరింటెండెంట్లు, ముగ్గురు డిపార్టుమెంట్ అధికారులు, 38 మంది ఇన్విజిలేటర్లు విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలో సోమవారం నిర్వహించనున్న పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎంఈఓ జంగిటి కృష్ణ ఆదివారం స్థానిక విలేకరులకు తెలిపారు. మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో 183 మంది విద్యార్థులు, మోడల్ స్కూల్‌లో 200 మంది, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 134 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు.

బీబీనగర్: మండలంలో సోమవారం నుంచి నిర్వహించనున్న ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండలంలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో మొత్తం 745మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

మోత్కూరు : మండలంలో సోమవారం నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి వేపూరి శ్రీధర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ఏర్పాటు చేసిన మూడు సెంటర్లలో 31 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు తెలిపారు. వీటి పరిధిలో 503 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, 306 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులని, 197 మంది ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు.

గుండాల : పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశామని ఎంఈఓ శ్రీధర్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఎస్ఎస్సీ సెంటర్ల ఇన్విజిలేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.213మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు చెప్పారు.

ఆలేరురూరల్ : ఆలేరులో పట్టణ కేంద్రంలో సోమవారం నిర్వహించనున్న పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ జంగటి కృష్ణ తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలో మొత్తం 560 మంది విద్యార్థులు పరీక్షలకు హజరుకానున్నట్లు తెలిపారు.


18వ రోజూ కొనసాగిన దీక్షలు



దీక్ష చేస్తున్న లప్పానాయక్ తండావాసులు

యాదగిరిగుట్ట రూరల్ : బస్వాపురం రిజర్వాయర్ ముంపు బాధిత గ్రామం అయిన లప్పానాయక్ తండావాసులు పరిహారం, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కోసం చేపట్టిన దీక్ష 18వ రోజూ ఆదివారం కొనసాగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న 206 ఎకరాల వ్యవసాయ భూమికి నష్ట పరిహారం, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వడంతో పాటు దాతర్‌పల్లిలో పునరావాస గ్రామం నిర్మించాలని డిమాండ్ చేశారు. తమకు న్యాయం జరిగే వరకు దీక్ష విరమించబోమని, కట్టపై నుంచి టెంట్ తీసేది లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దీరావత్ బుజ్జి శంకర్, ఉపసర్పంచ్ మంక్యా నాయక్, రవికాంత్, బిచ్యానాయక్ పాల్గొన్నారు.

బలగం సినిమా ప్రదర్శన



బలగం సినిమా వీక్షిస్తున్న గ్రామస్తులు

వలిగొండ : మండలంలోని ఎం. తుర్కపెల్లిలోని గ్రామ పంచాయతీ ఆవరణలో తుమ్మల సంజయ్ వీరారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ సౌజన్యంతో ఆదివారం రాత్రి బలగం సినిమాను ప్రదర్శించా రు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుమ్మల పద్మమ్మ, తుమ్మల యుగంధర్ రెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో రైతు సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, ఎంపీటీసీ యాస కవిత దంపతుల సహకారంతో ఆదివారం రాత్రి బలగం సినిమాను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఉపసర్పంచ్ నవ్య, యువజన మండలి అధ్యక్షులు పి. శ్యంతన్‌రాజు, ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి మురళీకృష్ణ పాల్గొన్నారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

వలిగొండ : మండలంలోని కెర్చిపెల్లిలో గ్రామంలో మండలకేంద్రంలోని ప్రగతి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శిబిరం ఆదివారం ముగిసింది. కార్యక్రమంలో సర్పంచ్ మంజుల, ప్రిన్సిపాల్ రమణ, పీఓ ధనుంజయ్య, ఉపాధ్యాయులు శ్రీశైలం, వెంకటేశం పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి

రామన్నపేట : ఈ నెల 14న నిర్వహించనున్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని వైస్ ఎంపీపీ, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ నాగటి ఉపేందర్ కోరారు. ఆదివారం రామన్నపేటలో ఉత్సవాల నిర్వహణకోసం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా నాగటి ఉపేందర్, కో కన్వీనర్‌గా సుక్క శ్రవన్‌కుమార్, సలహాదారులుగా మంటి లింగస్వామి, నోముల అశోక్, కక్కిరేణి విజయ్, యాదాసు యాదయ్య, కందుల హన్మంత్, ఏటెల్లి శ్రీనివాస్, మేడి సంతోష్, సభ్యులుగా నోముల విష్ణు, బొడ్డుపల్లి వెంకటేశం, వినయ్, నకిరేకంటి నర్సింహ, రవి, సైదులు ఎన్నికయ్యారు.

సర్వాయి పాపన్న సేన జిల్లా అధ్యక్షుడిగా భాను ప్రసాద్ గౌడ్

ఆలేరు రూరల్ : సర్వాయి పాపన్న సేన జిల్లా అధ్యక్షుడిగా ఆరె భాను ప్రసాద్ గౌడ్‌ను నియమిస్తూ ఆదివారం సర్వాయి ట్రస్ట్ చైర్మన్, పాపన్న సేన జాతీయ అధ్యక్షుడు పంజాల జైహింద్‌గౌడ్ నియమాకం పత్రం అందజేశారు కార్యక్రమంలో నాయకులు పంజాల శ్రవణ్ గౌడ్, సుదగాని హరిశంకర్ గౌడ్, పంజాల రామాంజనేయులు గౌడ్, పంజాల లోకేష్ గౌడ్, ఉట్కూరి భరత్ గౌడ్, చీర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్‌కు ఘన నివాళి



భువనగిరి : సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



భూదాన్‌పోచంపల్లి : సర్వాయి పాపన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మోత్కూరు : పాపన్నగౌడ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు



యాదగిరిగుట్ట : పాపన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

భువనగిరి : పట్టణంలోని భువనగిరి ఖిల్లాపై ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న ట్రస్ట్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని నిర్వహించారు. ఖిల్లా ఎదుట విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, సినీనటుడు పంజాల జైహింద్‌గౌడ్ పాల్గొని మాట్లాడారు. బహుజనుల అభ్యన్నతి కోసం పోరాడిన గొప్ప వ్యక్తి పాపన్నగౌడ్ అని కొనియాడారు. అంతకు ముందు అనంతరం అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ జడల అమరేందర్‌గౌడ్, పంచాల శ్రవణ్‌గౌడ్, బర్రె జహంగీర్, తంగళ్ళపల్లి రవికుమార్, బట్టు రామచంద్రయ్య పాల్గొన్నారు. మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో వరంగల్ ఐజీ తరుణ్‌జోషి, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ కిష్టయ్య, కమిషనర్ నాగిరెడ్డి, అన్విత్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఎన్ తిమ్మాపురంలో..

మండలంలోని బీఎన్ తిమ్మాపురం గ్రామంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లత రాజు , ఎంపీటీసీ ఉడుత శారద ఆంజనేయులు, ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్‌రెడ్డి, వార్డు సభ్యులు అశోక్ గౌడ్, బాలయ్య, సత్తయ్య, వెంకటేష్‌గౌడ్, రాములుగౌడ్, సుధాకర్, రాజశేఖర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయసాధనకు కృషిచేయాలి

యాదగిరిగుట్ట: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయసాధనకు కృషిచేయాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు, మనం ఫౌండేషన్ చైర్మన్ ఎరుకల హేమేందర్‌గౌడ్, యాదగిరిపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు సీస కృష్ణగౌడ్ అన్నారు. పట్టణంలోని గౌడ భవన్ వద్ద ఉన్న పాపన్న విగ్రహానికి, యాదగిరిపల్లి గౌడ సంఘం వద్ద పాపన్న చిత్రపటానికి వేర్వేరుగా పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షుడు కోల వెంకటేష్‌గౌడ్, కీసరి బాలరాజుగౌడ్, బండకింద ఆంజనేయులు, గడ్డం చంద్రం, గుండ్లపల్లి లింగం, ర్యాకల రాజు, గడ్డమీది రాజాలు, మల్లేష్, వాసు, సూదగాని శ్రీనివాస్, మిట్ట చంద్రమౌళి, శంకర్, భిక్షపతి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతిని ఆదివారం గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక తంగడపల్లి చౌరస్తాలోని సర్వాయి పాపన్న కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఎల్లగిరి గ్రామంలో..

మండల పరిధిలోని ఎల్లగిరి గ్రామంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతిని నిర్వహించారు. స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయం భవనం వద్ద ఏర్పాటు చేసిన పాపన్న చిత్రపటానికి సర్పంచ్ రిక్కల ఇందిరాసత్తిరెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గీత కార్మిక నాయకుడు మారగోని అశోక్‌గౌడ్ స్థానిక మహిళలకు కల్లు పోశారు.

అడ్డగూడూరు : మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సర్వాయి పాపన్న వర్ధంతిని ఆ ది వారం నిర్వహించారు. కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు సైదులు, వీరన్న, కంట్లం, నరేందర్‌రెడ్డి శ్రీహరి, శంకరయ్య, సందీప్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు కుర్మిండ్ల ఈశ్వర్ గౌడ్, మండల అధ్యక్షుడు నిరుగొండ బాల్‌రాజ్ గౌడ్, మచ్చ శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కుషంగల సత్యనారయణ, బాల్ నర్సింహ, ఆంజనేయులు, వెంకటేష్ గౌడ్, మహేష్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, బొందయ్య, మహేష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, మాణిక్యం గౌడ్, రాంపల్లి ప్రవీణ్ గౌడ్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో, రాజీవ్ గాంధీ చౌరస్తాలో మండలంలోని ఎం.తుర్కపెల్లి, సుంకిశాల గ్రామాల్లో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతిని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ నూతి రమేష్, సర్పంచ్‌లు మోగిలిపాక నర్సింహ, తుమ్మల పద్మమ్మ ఎంపీటీసీ పల్సం ర మేష్, బీసీ సంఘం మండల అధ్యక్షుడు యాదగిరి, యుగందర్ రెడ్డి, వెంకటేశం, లింగస్వామి, సత్తయ్య, సాయి, రాజు, స్వామి పాల్గొన్నారు.

బీబీనగర్: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్ సూపరింటెండెంట్ హరిశివకుమార్, సిబ్బంది పాల్గొన్నారు. పాపన్న సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, రామాంజనేయులుగౌడ్, శ్యామ్‌గౌడ్, జైహింద్‌గౌడ్, బాలకృష్ణ, అచ్చయ్యగౌడ్, బాల్‌రాజు, వెంకటేశ్, శేఖర్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో ఆదివారం గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయిపాపన్న వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు బండి మహేశ్‌గౌడ్, ముప్పిడి శ్రీను, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, గునిగంటి వెంకటేశ్, నర్సింహ, మల్లేశ్, వెంకటేశ్, గిరి, పాండు, రమేశ్, బాలరాజు, సుమన్, అరుణ్, శేఖర్, బాలరాజు, రాజు పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మారగోని శ్రీరామూర్తి ఆధ్వర్యంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రంగ శంకరయ్య, కొక్కొండ లక్ష్మీనారాయణ, ఎరుకల వెంకటేశ్‌గౌడ్, రాజుగౌడ్, నర్సింహులుగౌడ్, కిష్టయ్య, జమ్మయ్య, బాలయ్య, ఉపేందర్, వెంకటేశ్, బాలకృష్ణ, మల్లికార్జున్, పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, రాంకుమార్ పాల్గొన్నారు.

పేద వర్గాల కోసం పోరాడిన మహనీయుడు సర్వాయి పాపన్న

మోత్కూరు : పేద వర్గాల కోసం పోరాడిన మహనీయుడు సర్వాయి పాపన్నగౌడ్ అని బీసీ రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం మున్సిపల్ కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని బీసీ రిజర్వేషన్ సాధన సమితి, గీత వృత్తిదారుల సంఘం, మున్సిపల్ కార్యాలయ ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు బి.కళ్యాణ్‌చక్రవర్తి, పురుగుల వెంకన్న, వనం స్వామి, కోఆప్షన్ సభ్యులు గనగాని నర్సింహ, సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ కమిటీ అధ్యక్షులు మెరుగు యాదగిరి, సత్తయ్య గౌడ్, బీసు యాదగిరి, బుర్ర యాదయ్య, శ్రీనివాస్, బయ్యని రాజు, సూదగాని ఆంజనేయులు నిమ్మల శ్రీనివాస్, బుర్ర సంతోష్, బుంగపట్ల యాకయ్య, బుశిగంపల శ్రీకాంత్, గౌడిశాల శ్రీను, బీసు రాంబాబు, నర్సింహ్మాచారి, శాంతికుమార్ పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఖలీల్, శ్రీనివాస్, రామచంద్రయ్య, గంగాపురం సర్పంచ్ దార సైదులు, పాడిశెట్టి వెంకన్న, మల్లయ్య, యాదగిరి, శోభన్ బాబు, దేవేందర్, రాజు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు బీసు చందర్ గౌడ్, మండల అధ్యక్షుడు రంగ సత్యనారాయణ, ఆత్మకూరు(ఎం) అధ్యక్షుడు పంజాల నర్సయ్య, డైరెక్టర్‌లు నాతి రాజు, పంజాల కృష్ణమూర్తి, బొడిగె వెంకన్న, బూడిద నాగరాజు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలో కేజీకేఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల ఉపాధ్యక్షుడు తండ పాండురంగయ్య గౌడ్, గాజుల బాలరాజుగౌడ్, కొమ్మగాని ప్రభాకర్‌గౌడ్, లోడె ఉప్పలయ్య, దూడల కొమురయ్య, శ్రీనివాస్, వంగాల చంద్రమౌళి, రమేష్, రాములు పాల్గొన్నారు.

రామన్నపేట : సర్దార్ సర్వాయి పాపన్న ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బావండ్లపల్లి బాలరాజు అన్నారు. ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కూనూరు మల్లేశం, బైరు రామకృష్ణ, కందుల హన్మంత్, కాటమయ్య, సత్తయ్య, ఎర్ర మహాలింగం, గణేష్, శ్రీశైలం, సత్యం పాల్గొన్నారు. కక్కిరేణిలో జరిగిన కార్యక్రమంలో నర్సింహ, , నోముల సత్యనారాయణ, కె.శ్రీనివాస్, మల్లే సురేష్, శిగ రాజు, ప్రవీన్, ఈదులకంటి గణేష్, సైదులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో ఆదివారం మందుగుల కృష్ణమూర్తి వర్ధంతిని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని అభయ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరానికి నిర్వహించారు. కార్యక్రమంలో ఆస్పత్రి ఎండీ డాక్టర్ మందుగుల సరస్వతీ, డాక్టర్లు సిద్దార్థ, అనిల్, నగేశ్, రాజు, చిల్వేరు లక్ష్మణ్, సుంకరి నరేశ్, అనిల్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు అందజేత

చౌటుప్పల్ : పదో తరగతి విద్యార్థులకు ఆదివారం పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో ప్యాడ్‌లు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో గోశిక బాలనర్సింహ, శ్రీరాములు, బాలరాజు, గోశిక నర్సింహ్మ, భావనాఋషి, శ్రీకాంత్ ఉన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

భువనగిరిటౌన్ : మహనీయుల జయంతి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండారు రవి, బర్రె జహంగీర్, బట్టు రామచంద్రయ్య, ఈరపాక నర్సింహ, దేవేందర్, ప్రమీల, సుదర్శన్, కర్తల శ్రీనివాస్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఘనంగా ఈఎంటీ దినోత్సవం

భువనగిరి : పట్టణంలోని 108 కార్యాలయంలో ఆదివారం ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ దినోత్సవా న్ని నిర్వహించారు. కార్యక్రమంలో విష్ణు, మోహా న్‌రెడ్డి, విశ్వం, మహేష్, రాజేందర్ ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు : మండలంలోని పాడిచేడు గ్రామానికి చెందిన పర్వతం ఓంకారచారి ఇటీవల మృతి చెందాడు. మోత్కూరు స్వర్ణకారుల సంఘం సభ్యులు ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూ.5200 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాచారి, జయప్రసాద్, నవీన్, జగన్‌చారి, మనోహర్, బ్రహ్మచారి, జగదీశ్వరాచారి పాల్గొన్నారు.

పది పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

మోత్కూరు : పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానివిలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నిర్వహించే ఉద్యోగ, పోటీ పరీక్షలతో పబ్లిక్ పరీక్ష పేపర్లు కూడా లీక్ అవుతున్నాయన్నారు. ఆయన వెంట ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు ఇంజ ప్రశాంత్, వినయ్, భాస్కర్, నవీన్ పాల్గొన్నారు.

సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి గ్రామంలో ఈ నెల 5న నిర్వహించనున్న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని చీకటిమామిడి క్లస్టర్ ఇన్‌చార్జ్ మచ్చ శ్రీనివాస్‌గౌడ్ కోరారు. ఆదివారం చీకటిమామిడి గ్రామంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, వెంకటేష్‌గౌడ్, సర్పంచ్ మచ్చ వసంతా శ్రీనివాస్‌గౌడ్, వైస్ ఎంపీపీ గొడుగు శోభ చంద్రమౌళి, రాజన్ నాయక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

ఆత్మకూరు(ఎం): కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి మొలుగూరి రాజు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో అనిల్, అంబటి రవి, నవీన్, కిరణ్, తొండల అనిల్, పల్సం మహేష్, సుభాష్ పాల్గొన్నారు.